మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 31 జనవరి 2024 | పేజీలు 8

## సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగంతో పాటు

# ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

### మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగం తో పాటు ప్రజాప్రతినిధులు కృషి చేయాలనీ రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. మంగళవారం ఉదయం నాగర్ కర్నూల్ పట్టణంలో ని ఎస్.జే.ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో నీటి పారుదల, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ప్రోహిబిషన్, ఎక్సైజ్, అటవీ శాఖ, విద్యుత్, విద్యా శాఖ, వైద్య శాఖ, గనులు, భూగర్భ ఖనిజాలు, వ్యవసాయ వంటి దాదాపు అన్ని శాఖల పై సభలో చర్చించారు. అన్ని శాఖల పై చర్చ జరగటం పట్ల సభ్యులు హర్షం ప్రకటించారు. విద్యా శాఖ పై చర్చ సందర్భంగా మంత్రి కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో అయిన ప్రైవేట్ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటం లేదన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి గ్రామానికో గురుకుల పాటశాల స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే అందించవచ్చన్నారు. ప్రజాప్రతినిధులకు వచ్చే నిధులు, కలెక్టర్ నుండి కొంత నిధులు మిగిలినవి చందా వసూలు చేసి ప్రతి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 6 నుండి 9 గంటలు సాయంత్రం 4.00 నుండి 7 వరకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు అదనంగా ప్రైవేటుగా ఉపాధ్యాయులను నియమించి శారీరక వ్యాయామం, విద్యా ను ఒక క్రమ ప్రకారం అందిస్తే ప్రతి గ్రామానికి ఒక గురుకుల పాటశాల స్థాయి విద్యను అందించవచ్చు అన్నారు. విద్యా వైద్యానికి తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన్ననూర్ నుండి వట్వర్లపల్లి వరకు ఉన్న విద్యుత్ కేబుల్ వెలాడుతు చాలాచోట్ల విద్యుత్ తీగలు తెలిపోయి షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదాలు జరుగుతున్నదని అచ్చంపేట శాసన సభ్యులు సభా దృష్టికి తెచ్చినందున కొత్తగా కేబుల్ మార్చడానికి ఎంత నిధులు అవసరమౌతాయి అనేది ప్రతిపాదనలు పంపించాలని అధికారిని ఆదేశించారు. గత 5-6 సంవత్సరాల్లో మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్లు, ఇప్పటి వరకు పూర్తి అయిన వాటి వివరాలు, వ్యవసాయ బోరు బావులకు రైతులు కట్టిన డి డి లు ఎన్ని, ఎన్నింటికి కనెక్షన్లు ఇవ్వడం జరిగింది పెండింగ్ వివరాలు, గ్రామాల్లో ఇళ్ళ పై నుండి వెళుతున్న విద్యుత్ లైన్ అలైన్మెంట్ మార్చవలసినవి ఎన్ని వాటికి నిధులు ఎంత కావాలి అనేది పూర్తి వివరాలు పెన్ డ్రైవ్ ప్రజాప్రతినిధులు అందరికీ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. వారం తర్వాత విద్యుత్ శాఖ పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్ వంటి కీలక శాఖల పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బస్సుల సౌకర్యం కల్పించాలని విద్యార్థులు పాఠశాలకు వెల్లడానికి అవాంతరాలు లేకుండా చూడాలని రోడ్డు రవాణా శాఖ అధికారిని సూచించారు. సభ సజావుగా జరగటం, దాదాపు అన్ని శాఖల పై చర్చ జరగటం అభినందనీయం అని అన్నారు. అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీ కృష్ణ పలు శాఖల పై ప్రశ్నలను లేవనెత్తి పరిష్కారాలు చూపించారు. విద్యుత్ శాఖ చర్చ సందర్భంగా మన్ననూర్ నుండి వట్వర్లపల్లి వరకు విద్యుత్ కేబుల్ వేళ్ళాడుతూ ఉండటం, అచ్చంపేట నుండి మద్దిమాడుగు వరకు ఒకే లైన్ పై 5 సబ్ స్టేషన్లు ఉండటం తద్వారా మద్దిమడుగు కు లో ఓల్టేజ్ ఏర్పడటం జరుగుతుంది అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ళ పై నుండి విద్యుత్ తీగలు వెళుతున్న వాటిని మార్చడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎస్. ఈ విద్యుత్ శాఖను సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటిల్లో 200 యూనిట్ల వరకు వినియోగదారులకు ఉచిత విద్యుత్తు పథకాన్ని వంద రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామని

మిగతా 2లో

## స్వీపింగ్ మిషన్ కొనుగోలులో అధికారులు,

# ప్రజాప్రతినిధుల అవినీతి..!



- ఆగ్రోటెక్ కంపెనీతో కలిసి 64 లక్షలకు కొనుగోలు
- అగ్రి గోల్డ్ పార్కు స్థలాల కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- మున్సిపల్ చైర్మన్‌గా ఉండి అధికారుల నిర్లక్ష్యాన్ని ఎందుకు ప్రశ్నించలేదు : కౌన్సిలర్ బ్రహ్మం
- అంచనాలకంటే ఖర్చుల పద్దు ఎలా ఎక్కువ ఉంటుంది : కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి
- మున్సిపల్ పన్నులు వసూలు చేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు : మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో రోడ్లను శుభ్రపరిచేందుకు రూ.64 లక్షల వ్యయంతో గత రెండున్నర ఏళ్ల క్రితం స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేశారని నాణ్యత లేని అసెంబ్లీడ్ ఫిట్టింగ్ కలిగిన యంత్రాన్ని కొనుగోలు చేసి అధికారులు ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడ్డారని మున్సిపల్ కౌన్సిలర్లు ఆరోపించారు. మంగళవారం వనపర్తి పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్

మిగతా 2లో

## హామీల అమలులో

# కాంగ్రెస్ విఫలం

- పార్లమెంటట్ ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్




**మహమూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్రంలో అమలు సాధ్యం కాని హామీలిచ్చి వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయింది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మహబూబ్‌నగర్ నియోజకవగర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు రాలేదని, పెన్షన్ రాలేదని గ్రామాల్లో ఫిర్యాదు ఎక్కువ అయ్యాయన్నారు. వ్యవసాయానికి కూడా పూర్తి స్థాయిలో కరెంటు ఇవ్వడంలేదన్నారు. ఓడిపోయామనే బాధ మరిచి ధైర్యంగా నాయకులు, కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల ఎలక్షన్‌లో, గత ఎన్నికల పొరపాట్లను సరిచేసుకొని కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. సీఎం సహాయనిధి నుండి ప్రజలకు తాను 30 కోట్ల హాస్పిటల్స్ బిల్లు ఇప్పించడం జరిగిందన్నారు. లివర్ చెడిపోయి ప్రాణాలు పోతుంటే కాపాడిన

మిగతా 2లో

# నేటితో సర్పంచుల పదవీకాలం పూర్తి



- పల్లెల్లో ఇక స్పెషల్ ఆఫీసర్ల పాలన
- గ్రామపంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే.!
- అంటే అవును అనే అంటున్నారు.
- మరి గ్రామాల్లో పాలన ఎలా?
- సర్పంచ్‌ల ప్లేస్‌లో ఎవరిని నియమిస్తారు?

**ఉండవెల్లి మేజర్ న్యూస్:** సర్పంచ్‌లకు ఉన్న చెక్ పవర్‌ను ఎవరికి ఇస్తారు. గ్రామాల్లో పాలనను ఎవరు కొనసాగిస్తారు. అనేక అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వం పంచాయతీ రాజ్ అధికారులపై ఉన్నది. అయితే నేటి తో ఇప్పుడు ఉన్న సర్పంచ్‌ల పదవికాలం ముగుస్తుంది. మరి మరికొన్ని రోజులు సర్పంచ్‌ల పదవికాలాన్ని కొనసాగిస్తారా లేక ప్రత్యేక అధికారులను నియమిస్తారా. నేటి తో సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తుంది. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహణ కష్టం అని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు కనీసం 3 నెలల సమయం కావాలి అని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు అంటున్నారు. కానీ అంత సమయం లేకపోవడంతో ఈ సర్పంచ్‌ల పదవి కాలాన్ని పొడిగిస్తారా లేక ప్రత్యేక అధికారి పాలన పెడతారా అనేది స్పష్టం చేయడం లేదు ప్రభుత్వం. గ్రామాల్లో ఉన్న సమస్యలు, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తాం అని చెప్పిన 6 గ్యారెంటీలు ఎలా.? అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు. మరోవైపు గ్రామసభలు పెడితే 6 గ్యారెంటీలతో పాటు, ఇతర హామీలపై ప్రభుత్వాన్ని, అధికారులను ఎక్కడ నిలదీస్తారో అని ఎన్నికలను వాయిదా వేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అంటున్నారు గ్రామ సర్పంచ్‌లు. సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో గ్రామ పంచాయితీ చెక్ పవర్ ఎవరికి ఇస్తారో అనేది ఇంకా స్పష్టం కావాల్సి ఉంది. ఆయితే ఎంపిడిఓతో పాటు గ్రామ కార్యదర్శికి ఇస్తారా.. లేక ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ ఇంజనీర్‌లకు ప్రత్యేక బాధ్యతలు ఇస్తారా.. అదీకాక 4 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని ఇంచార్జిగా నియమించి వారికే చెక్ పవర్ ఇస్తారా.? అనే అంశం ఇంకా తేలాల్సి ఉంది. అయితే గతంలో 4,5 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని నియమించి గ్రామ కార్యదర్శికి చెక్ పవర్ ఇచ్చారు. ఈసారి కూడా గతం మాదిరిగానే చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా.. సమయానికి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదు. ఈసారి కూడా అదే తరహా వ్యవహరిస్తోంది అని అంటున్నారు సర్పంచ్‌లు. అసలే గ్రామాల్లో రైతులకు రైతు బంధు అమలు చేయలేదు. ఎన్నికల్లో గెలవగానే 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తాం అని చెప్పిన సీఎం ఇప్పటివరకు దానిపై సమీక్ష

మిగతా 2లో

## కాంగ్రెస్ విఫలం

(మొదటి పేజీ తరువాయి)


నాయకులు సైతం పార్టీ మారి ఇతర అభ్యర్థులు మద్దతు పలకడం బాధాకరం అన్నారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ బిజేపి కలిసి తనను ఓడించాయని ఆరోపించారు. పార్టీ మారిన వారి గురించి పట్టించుకోరాదని సూచించారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు లేక, కరెంటు లేక వ్యవసాయం వదిలి వలస పోయే పరిస్థితిని కాంగ్రెస్ నాయకులు తీసుకోచ్చారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పదవులు కాపాడుకోవడానికి డిల్లీ తిరగడం తప్పా ప్రజల గురించి పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల్లో వ్యతిరేకత చూసి సర్పంచు ఎన్నికలు పెట్టేందుకు ప్రభుత్వం భయపడుతుందన్నారు. సమావేశానికి ముందు గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. సమావేశంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ వెంకటేశ్వర్‌రెడ్డి నాయకులు రాజేశ్వర్‌గౌడ్, కోరమోని నర్సింహులు, డిసిసిబి ఛైర్మన్ వెంకటయ్య, గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటితో సర్పంచుల పదవీకాలం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

జరపలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలను నిర్వహిస్తే గెలువం అనే భావనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రత్యేక అధికారి పాలన తేవాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. గ్యారెంటీలు అమలు చేసి కొన్ని పథకాలు లబ్ధిదారులకు అందించాక గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోతే లాభం చేకూరుతుంది అని భావిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ సర్పంచ్‌లు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. అంతేకాదు గ్రామాల్లో బీఆర్ఎస్‌కు బలమైన క్యాడర్ ఉంది. ఇలాంటి సమయంలో ఎన్నికలకు వెళ్తే బీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందని అని అంటున్నారు. అందుకే ప్రత్యేక అధికారి పాలన పెట్టి గ్రామాల్లో కొన్నైనా హామీలు అమలు చేసి ఎన్నికల్లోకి వెళ్లాలని భావిస్తోంది అని సమాచారం. అందుకే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## నవాబ్ పేట మండలంలో మరో నాయకుడి అవినీతి బాగోతం బట్టబయలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** నవాబ్ పేట మండల రైతుల సొమ్ము కాజేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాంప్రసాద్ అక్షరాల 5,32,925 రూపాయలు 18 శాతం మిత్తితో 1500000 లక్షలు రూపాయలు వారణాసి రాంప్రసాద్ రైతులకు చెల్లించాలి కానీ చెల్లించలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు. వీళ్ళపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొలేదని అన్నారు . ఈ విషయాలపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేసారు.ఎంఎల్యే అనిరుద్ రెడ్డికి ఈ సవాల్ సోషల్ మీడియాలో రెండవది కావడంతో ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సింది.

## బస్తీ దవఖాన, పాఠశాలలో భోజనశాల గదిని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్





**దేవరకద్ర (కౌకుంట్ల)మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలంలోని గురకొండ గ్రామంలో బస్తీ దవఖాన మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనశాల గదిని స్థానిక సర్పంచ్ ,అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉషనప్ప, మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి ,అంజన్ కుమార్ రెడ్డి, చందు గౌడ్, ఉపసర్పంచ్, ఎంపిడిఓ,అధికారులు, మండల నాయకులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేశారు. ఎక్సైజ్ శాఖ చర్చ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను క్రమంగా నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కిరణం షాపుల్లో సైతం బెల్ట్ షాప్ నడుస్తుందని దానితో పాటు హైదరాబాద్ నుండి మాదక ద్రవ్యాల సరఫరా అయి విద్యార్థులు, యువత బానిసలై తమ జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా నేరాల సంఖ్య పెరగడం, యాక్సిడెంట్లు అధికం కావడం వంటి అనర్థాలు జరుగుతున్నాయన్నారు. అందువల్ల గుడుంబా, మాదక ద్రవ్యాల సరఫరా పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారిని ఆదేశించారు. అటవీ శాఖ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల్లో తరతరాలుగా సాగులో ఉన్న వారిని గుర్తించి అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలని, రాయవరం, క్యాంప్ రాయవరం వంటి ప్రాంతాల్లో అర్హత లేని వారికి ఇప్పటికే ఇచ్చి ఉంటే వాటిని రద్దు చేయాలని సూచించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ రాయవరం, క్యాంప్ రాయవరం ప్రాంతాల్లో అనర్హులకు ఎవరికి పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వలేదని చెప్పారు. ఆర్. ఒ.ఎఫ్.ఆర్ ప్రకారం ఇది నిరంతర ప్రక్రియ అని, ఎవరైనా సరైన ఆధారాలు చూపించి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. విద్యా శాఖ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ అమ్రాబాద్ మండలంలోని ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని దీనిని అధిగమించడానికి హైదరాబాద్ లేదా ఇతర ప్రాంతాల నుండి ప్రైవేట్ ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని వారికి అవసరమైన వసతి ఉచితంగా కల్పిస్తామని విద్యా శాఖ అధికారిని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వైస్ జడ్పి చైర్మన్ బాలాజీ సింగ్ పలు అంశాల పై ప్రశ్నలు సంధించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి రైతుల నుండి భూసేకరణ చేసిన టోకెన్లు రూ. 37 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, ఇంకా సర్వే చేయాల్సినవి సైతం చాలా ఉందని సభా దృష్టికి తీసుకొచ్చారు. 37 కోట్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. మిషన్ భగీరథ పై మాట్లాడుతూ రానున్న వేసవి కాలానికి అనుగుణంగా గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కెడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి తాగు నీటి సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా అమ్ముతూ, బెల్లం అమ్ముతూ పట్టుకున్న వారిని అరికట్టి వారికి ఉపాధి కల్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. చౌకధర దుకాణాలు లేని చోట కొత్తగా చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

సర్వసభ్య సమావేశంలో జడ్పీటిసి, ఎంపిపి సభ్యులు అధికారులకు పలు ప్రశ్నలు అడిగారు . పదర మండల జడ్పిటిసి సభ్యులు రాంబాబు మాట్లాడుతూ తమ మండల పరిధిలో నెట్వర్క్ లేనందున గిరిజనులు మొబైల్ వాడలేకపోతున్నరని అక్కడ సెల్ టవర్ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని అటవీ శాఖ అధికారిని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పదరా లోని జొత్య నాయక్ తాండ గ్రామ పంచాయతీ, చెన్నంపల్లి, పిల్లిగుండు ప్రాంతాల మహిళలు వినియోగించుకొలేకపోతున్నరు అన్నారు. ఈ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేదని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి మాట్లాడుతూ ఇటీవల జియో నెట్వర్క్ వారికి సెల్ టవర్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రాథమిక అనుమతి ఇవ్వడం జరిగిందని, నిబంధనల ప్రకారం అటవీ శాఖకు జమ చేయాల్సిన కొత్త డబ్బును జమ చేస్తే పూర్తిస్థాయి అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భారత్ సంచార నిగం వారు సైతం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకుంటే వారికి సైతం సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. కోడెరు మండలం జడ్పి హైస్కూల్ పాడుబడి పాములు వస్తున్నట్లు విద్యార్థులు భయపడుతున్నారని మన ఊరు మనబడి కింద వెంటనే పనులు చేపట్టాలని కోరారు. తిమ్మజిపెట డిస్ట్రిబ్యూషన్ కెనాల్ కు భూసేకరణ చేపట్టి పనులు చేపట్టాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అగ్రిమెంట్ చేసుకొని పనులు పూర్తి చేసిన వాటికి వెంటనే ఎంబి పూర్తి చేసి బిల్లులు ట్రేజరికి పంపించాలని పంచాయతీరాజ్ ఇంజనీరు కు ఆదేశించారు. కొల్లాపూర్ జడ్పీటిసి సభ్యులు మాట్లాడుతూ ముక్కిడిగుండం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ తొలగించి తాగు నీరు లేకుండా చేశారని సభా దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మిషన్ భగీరథ అధికారి అక్కడ వంతెన నిర్మాణం చేస్తాము అంటే తొలగించమని, కానీ వంతెన నిర్మాణం జరగటం లేదు కాబట్టి రెండు రోజుల్లో పైప్ లైన్ పునరుద్ధరిస్తామని తెలియజేశారు. గిరివికాసం కింద అచ్చంపేట లో 32 బోరు బావులు మంజూరు అయితే కేవలం 8 బోర్లకు మాత్రమే విద్యుత్ కనెక్షన్ ఇచ్చారని అదికూడా ఒక పొలం పై నుండి మరో పొలం లో ఉన్న రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు కానీ దగ్గర ఉన్న బోరుకు ఇవ్వకుండా వివక్ష చూపించారని ఆరోపించారు. పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాముల రైతులకు మంజూరు అయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, 80 స్తంభాలు అక్కడి విద్యుత్ శాఖ ఎ. ఈ అక్రమంగా కుమ్మర గ్రామానికి అమ్ముకున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని జడ్పీటిసి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి విచారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జడ్పీటిసి సభ్యులు, ఎంపిపి లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాప్రతినిధుల అవినీతి..!

(మొదటి పేజీ తరువాయి)





సమావేశం మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఖర్చు , ఆదాయం , 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ వివరాలను సమావేశంలో కౌన్సిలర్లు చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ... గోపాల్ పేట రోడ్డులోని డిగ్రీ కళాశాల సమీపంలోని అగ్రిగోల్డ్ వెంచర్‌లో గతంలో పార్కు స్థలాల కోసం వదిలిన స్థలాలను కొందరు వ్యక్తులు కంపెనీ దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకుని వాటిని ప్లాట్లుగా మార్చి విక్రయించారని అప్పట్లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా పార్కు స్థలాల్లో హరితహారం కింద మున్సిపల్ అధికారులు మొక్కలు నాటారని , మళ్లీ ఇటీవల మొక్కలను తొలగించి ప్లాట్లుగా మార్చారని ప్రభుత్వ స్థలం అంటూ అగ్రిగోల్డ్ పార్కు స్థలాల దగ్గర ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించారని వీటిపై సమగ్ర విచారణ జరపాలని కౌన్సిలర్ పాకనాటి కృష్ణ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ..... మున్సిపాలిటీ చట్టం ప్రకారం అప్రూవల్ కలిగిన లేఅవుట్లలోనే ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని అదనపు కలెక్టర్ విచారణ చేసి పూర్తి నివేదికను అందజేస్తారని కలెక్టర్ హామీ ఇచ్చారు. మున్సిపల్ సిబ్బంది ఇంటి ట్యాక్స్‌లు, మంచినీటి బిల్లులు వసూలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతుండగా కాంగ్రెస్ కౌన్సిలర్ బ్రహ్మాచారి మున్సిపల్ చైర్మన్‌గా ఉండి ఇన్నాళ్లు ఏం చేస్తున్నారని తమరు చైర్మన్‌గా అధికారులతో పని చేయించలేకపోతున్నారని ప్రశ్నించారు. అనంతరం మరో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి మాట్లాడుతూ... కొన్ని వార్డులలో పేర్కొన్న అంశాలపై అంచనాలకంటే ఖర్చు పద్దులు ఎక్కువ చూపిస్తున్నారని ఇది ఏవిధంగా అర్థం చేసుకోవాలని ఎక్కడైనా అంచనాలకంటే ఖర్చు ఎక్కువగా ఉంటుందా అంటూ మున్సిపల్ సిబ్బందిని ఆమె ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ.... మున్సిపాలిటీలో పని చేసే కొందరు సిబ్బంది ఇంటి పన్నులను , నల్లా బిల్లులు వసూలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారని ఒక ఇంజనీర్ మున్సిపాలిటీలో నియంతలా వ్యవహరిస్తున్నారని, రివ్యూ సమావేశానికి కూడా హాజరు కావడం లేదని గట్టు యాదవ్ తెలిపారు. అనంతరం ఈ సమావేశంలో వివిధ సమస్యలపై కౌన్సిలర్లు అధికారులకు వివరించారు.

## రోడ్డు విస్తరణలో నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లించాలి

### - ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన 28వ వార్డు కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణలో నష్టపోయిన 50 మంది బాధితులకు పరిహారంతో పాటు డబల్ బెడ్ రూమ్ ప్లాట్ స్థలాలు అందించాలని 28వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మంజుల గోపాల్ యాదవ్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వినతి పత్రం అందజేశారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న బాధితులను ఆదుకోవాలని, వనపర్తి పట్టణంలో వివిధ వార్డుల్లో నష్టపోయిన వారికి డబల్ బెడ్ రూములు ఇచ్చారని, అదే ప్రాతిపదికన 28వ వార్డు పరిధిలో ఉన్న షాపులు కోల్పోయిన బాధితులకు పరిహారం లేదా డబల్ బెడ్ రూములు అందించి తోడ్పాటు అందించి ఆదుకోవాలని ఆమె ఎమ్మెల్యేను కోరారు.

## రక్త దానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

### - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేద్దాం

### - సర్పంచ్ గుడిబండ గోపి నాయక్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 3న మాజీ మంత్రి వర్యులు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్ లో ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరం తో పాటు జన్మదిన వేడుకల్లో పాల్గొని రక్తదానం చేసి ప్రాణ దాతలు కాండని అలాగే జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని వాయిల్ కుంట తండా సర్పంచ్ గుడిబండ గోపి నాయక్ పిలుపునిచ్చారు, మంగళవారం గోపి నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీన జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రక్తదాన శిబిరం ఉంటుందని కావున బాలానగర్ మండలానికి చెందిన ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సింగల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీబీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా, కార్మిక ,రైతు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా విభాగం నాయకులు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అభిమానులు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని సర్పంచ్ గుడిబండ గోపి నాయక్ కోరారు

## తలుపునూరు వాసి,చరిత్ర అధ్యాపకుడు కృష్ణకు ఎం ఫీల్ డిగ్రీ పట్టా



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల కొండనాగుల చరిత్ర అధ్యాపకులు కావలి కృష్ణయ్యకు శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుంచి ఏం ఫీల్ డిగ్రీ పట్టాను వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ తంగేడు కిషన్ రావు చేతుల మీదుగా మంగళవారం పొందారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కృష్ణ మాట్లాడుతూ "కొండనాగుల చరిత్ర సంస్కృతి – నాగర్కర్నూల్ జిల్లా,ఒక పరిశీలన" అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసానికి మాస్టర్ డిగ్రీ పట్టాను లభించినట్లు తెలిపారు. "మన ఊరు – మన చరిత్ర" అనే గ్రామీణ చరిత్రలపై పరిశోధనకు అవకాశం కల్పించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీశైల ప్రాంగణం చరిత్ర సంస్కృతి పురావస్తు శాస్త్ర పీఠం రీసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ భుక్య బాబురావు , వైస్ ఛాన్సర్ తంగిడి కిషన్ రావు, రిజిస్టర్ బట్టు రమేష్, చరిత్ర సంస్కృతి పురావస్తు శాఖ పీఠాధిపతి ముసుగు శ్రీనివాస్ రావు, అధ్యాపకులు శోభన్ బాబు, యూనివర్సిటీ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సబేరా కతున్ మరియు అధ్యాపకులు గ్రామస్తులు సారంగపాణి విద్యాసాగర్ ,కోదండ రామాచారి ,లెక్చరర్ ఆనంద్ కొండల్ గురుస్వామి,బుచ్చయ్య స్వామి ,బాలరాజ్ తదితరులు అభినందించారు.

## మున్సిపాలిటీలో సివిల్స్ సిటిజన్ చాటర్ ఏర్పాటు చేయండి

### - వివేకానంద యూత్ అధ్యక్షులు రజిని బాబు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సివిల్స్ సిటిజన్ చాటర్ ఏర్పాటు చేయాలని మంగళవారం రోజు వివేకానంద యూత్ అధ్యక్షులు రజిని బాబు కమిటీ సభ్యులు ఆర్ ఐ మద్దిలేటిది వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక పట్టణ ప్రజలకు అందించే సేవలు గురించి సేవల వివరాలు వాటి టైం పీరియడ్ సేవలు ప్రొసీజర్ తదితర విషయాలు ఫీజులతో ప్రింటింగ్ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ అందించు సేవల పట్ల అవగాహన కల్పించాలని వారి సందర్భంగా వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు రంగా, సంజీవ నాయుడు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువతి మృతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పిడెంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో యువతి మృతి చెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఎద్దుల వెంకప్ప నర్సింగమ్మకు కూతురు పద్మ (19 ) మంగళవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇల్లు మిద్దేపై బట్టలు ఆర వేసి కిందికి దిగుతున్న సమయంలో ప్రమాదవశత్తు వైర్ తాకి షాక్ కొట్టడంతో కుటుంబ సభ్యులు గమనించి జిల్లా ఆసుపత్రి నారాయణపేట కు తరలించారు అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించరాని కుటుంబ సభ్యులు తెలిపారు మృతు రాలుకి గత నెల క్రితం మున్ కన్ పల్లి గ్రామానికి చెందిన యువకుని తొ నిక్షితార్థం చేశారు మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వ పరాంగ అదుకొని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తుల డిమాండ్ చేశారు

## విద్యలో పాలమూరును మొదటి స్థానంలో ఉంచుతాం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** విద్యలో మహబూబ్ నగర్ జిల్లాను మొదటి స్థానంలో ఉంచడమే తమ లక్ష్యమని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఐడిఓసి లో జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తో కలిసి ఆయన పదవ తరగతి విద్యార్థులకు ఉద్దేశించి "ఎమ్మెల్యే విద్యా యాత్ర" పేరుతో రూపొందించిన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద పిల్లలకు సైతం నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ విధానంలో పాఠాలు బోధించడం వల్ల విద్యార్థుల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు .స్వచ్ఛంద సంస్థలు, జిల్లా అధికారులు అందరి సహకారంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం 8, 9 తరగతులు చదివే విద్యార్థులకు కూడా డిజిటల్ స్టడీ మెటీరియల్ ఇచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు .పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నాణ్యమైన విద్యకై ఇటీవల కాలంలో ప్రభుత్వం సైతం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నదని అన్నారు. కరోనా సందర్భంగా అనేక ప్రైవేటు సంస్థలు ఆన్లైన్ ద్వారా విద్యను అందించాయని, అయితే వేలకు వేల రూపాయలు చెల్లించి ఆన్లైన్ విద్యను పొందలేని విద్యార్థులకు డిజిటల్ విద్యను ఉచితంగా అందించాలన్న ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని, సిఎస్ఆర్ కింద మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సుమారు 2200 మందికి స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రభుత్వ విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, మహబూబ్ నగర్ జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా, స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా తయారు చేయాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైందని, అందువలన విద్యార్థులు రానున్న 40 రోజులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చదువుద్వారానే ప్రపంచాన్ని మార్చవచ్చన్న నెల్సన్ మండేలా సూక్తిని ఆయన విద్యార్థులకు తెలియజేస్తూ పదవ తరగతిలో పదికి పది జిపిఏ సాధించేలా కృషి చేయాలని , జిల్లాలో 100% అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. మహబూబ్ నగర్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాల గా అప్ గ్రేడ్ చేసే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అంతేగాక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లేదా యూనివర్సిటీని తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని ,ఐటి కారిడార్ లో ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి చాలా ముఖ్యమైనదని అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు విద్యలో అనేక కొత్త కొత్త విషయాలు తీసుకొస్తున్నప్పటికీ వివిధ కారణాలవల్ల ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు వెనుకబడి ఉంటున్నారని అన్నారు. అలాంటి వారి కోసం ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు సహకారాన్ని అందించడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చని గుర్తించి మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికైన అనంతరం విద్యపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి నియోజకవర్గం లోని 2200 మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ అందజేయడం సంతోషమని అన్నారు. 3డి స్టడీ మెటీరియల్ ను బోధించడం వల్ల వారి మస్తిస్కంలో అలాగే ఉండిపోతుందని ఆయన తెలిపారు. రానున్న రెండు నెలల కాలం పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సంపాదించాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, యునైటెడ్ వేస్ అకాడమీ సీఈవో భూషణ్, శేఖర్ ,రష్మి , 5 మంత్రా అకాడమీ సీఈఓ కిరణ్, ధనరాజ్ ఏ ఎం ఓ బాలు యాదవ్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ ను అందజేశారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన అమరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయాల సాధన దిశగా పౌరులంతా కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం (జనవరి 30) షహీద్ దివస్ సందర్భంగా స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నాగర్ కర్నూల్ ఐడిఓసి కలెక్టరేట్ కార్యాలయా ప్రజావాణి హాల్లో జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది 2 నిముషాలు మౌనం పాటించి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించి అమరులైన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవడమే కాకుండా వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి త్యాగంతోనే నేడు స్వేచ్ఛాయుత దేశంలో జీవిస్తున్నామని అన్నారు. అమరుల త్యాగాలు ఎంతో గొప్పవని, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జిల్లా అధికారులు నర్సింగ్ రావు, సీతారాం, పత్యా నాయక్, శ్రీనివాస్ బాబు, కమలాకర్ రెడ్డి, కలెక్టరేట్ సూపరిండెంట్లు జాకీర్ అలీ, కార్తీక్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించండి - సామాజిక సేవాకర్త కుమ్మరి రాములు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పార్టీల నాయకులు ఐక్యంగా ఉండి కోయిలకొండ మండలానికి అభివృద్ధికి కృషి చేయాలని సామాజిక సేవకర్త వింజమూరు కుమ్మరి రాములు తెలిపారు. మంగళవారం మండలంలో ఉన్న వింజమూరు గ్రామపంచాయతీ లోని సర్పంచ్ పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా 44 గ్రామపంచాయతీల సర్పంచులకు సామాజిక సేవ కుమ్మ రి రాములు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవాకర్త మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న నాయకులు పార్టీల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. మండలంలో ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. మండలంలో ఉన్న ప్రజలు ఏ సమస్య వచ్చినా తమకు నేరుగా తెలియజేస్తే నిరంతరము ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అంతకముందు మండలంలో ఎన్నో సేవా కార్యక్రమంలో చేసినా కుమ్మరి రాములకు మండల సర్పంచులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, సర్పంచులు నారాయణరెడ్డి కర్ణాకర్ రెడ్డి , కల్పనా బచ్చిరెడ్డి, బత్తుల మొగులయ్య ,శాంతి హరీ సింగ్, రజిత రవీందర్ రెడ్డి ,ఆంజనేయులు యాదవ్ ,గోపాల్ యాదవ్, ఆంజనేయులు ,చరితా ద యాకర్ రెడ్డి, వింజమూరు ఉపసర్పంచ్ భీమయ్య, అయ్యవారిపల్లి ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, ఆసి రెడ్డి, మల్లయ్యా యాదవ్, వాసు రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 16న జరుగు జరగనున్న సమ్మెలో అంగన్వాడీలంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి కోరారు. జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ రాష్ట్ర సదనం వద్ద జరిగిన అంగన్వాడీ టీచర్ల జనరల్ బాడీ సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్పటి నుండి అంగన్వాడి ఉద్యోగుల పర్మనెంట్, కనీస వేతనము, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ చెల్లింపు సమస్యలేవీ పరిష్కారం కాలేదు అన్నారు. ఐసిడి ఎస్ సంస్థను ప్రైవేటీకరించడానికి బడ్జెట్ తగ్గించి క్రమంగా నిర్వీర్యపరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికుల ఉద్యోగులు పాల్గొన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ ,సరోజ నారాయణమ్మ ,లక్ష్మీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన బూత్ యూత్ కమిటీల ఎన్నిక



**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సూది రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నూతన బూత్ యూత్ కమిటీలు ఏర్పాటు చేశారు. మూసాపేట్ గ్రామంలో 79 వ బూత్ యూత్ అధ్యక్షుడిగా బల్లె నవీన్ కుమార్, 80 వ బూత్ అధ్యక్షుడుగా ఎండి తాజుద్దీన్ ,81 వ బూత్ యూత్ అధ్యక్షుడిగా ఎండి ఖలీల్, అచ్చాయి పల్లి గ్రామంలో 76 వ బూత్ యూత్ అధ్యక్షుడిగా బోడి మహేందర్ ను ఎన్నుకున్నారు. జానంపేట గ్రామంలో 72వ బూత్ యూత్ అధ్యక్షుడిగా ఆనంద్,73 బూత్ వ యూత్ అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి,74 వ బూత్ యూత్ అధ్యక్షుడిగా ఎంకే ప్రకాష్,75 వ బూత్ యూత్ అధ్యక్షుడిగా బి ఉదయ్ కుమార్ గౌడ్, ఈ కార్యక్రమంలో శెట్టి శ్రవణ్,బోయ రవి, జాన%శీ%పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడి వెంకటేష్, బి రాజేందర్ రెడ్డి, ఆచయపల్లి సీనియర్ నాయకులు బోయని మన్నెంకొండ, నెంబర్ నాగన్న,

## లక్ష్మీ నగర్ కాలనీలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేత



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెంది న కావలి హనుమంతు లక్ష్మీనగర్ కాలనీలో ఏర్పాటు చేసుకోవడానికి రెండు మైకు పొంగాలు యూనిట్ గడ్డ సర్వీస్ వైర్ గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతిరోజు గుడి దగ్గర వేసే భక్తి గీతాలు, భక్తి ప్రవచ నాలు, దీనికి గాను అయ్యే ఖర్చుకు గాను తన వంతు సహాయంగా అక్షరాల పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కావలి హనుమంతు కు లక్ష్మీ నగర్ కాలనీవాసులు మరి యు హిందూ ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**మూసాపేట్ మేజర్ న్యూస్** మండలంలోని వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం యంగ్ ఇన్‌ఎర్త్ లీడర్ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్( %జ+=%) సంస్థ ప్రతినిధులతో పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు %జ+=% సంస్థ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత విద్యార్థుల దశ నుండే పర్యావరణంపై అవగాహన ఉండి బాధ్యతాయుతంగా వుంటూ సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ శ్రీనివాస్,సి జీ అర్ ఉపాధ్యాయుడు దాసప్ప, శ్రీకాంత్, బాలరాజు, నాగరత్నం, జయమ్మ ,పురుషోత్తం ,విజయ్ కుమార్ ,పల్లెర్ల రామ్మోహన్ రావు, సంతోష్, గోపాల్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం విలేకరుల కార్యాలయంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా జి. బాలవర్ధన్ (%ఎమీఎ%), ఉపాధ్యక్షులుగా గోపాలకృష్ణ (ముద్ర), ఎస్.కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పరుష రాముడు (ఆంధ్రప్రభ), కోశాధికారిగా బి.రమేష్, ముఖ్య సలహాదారులుగా రవీందర్ గౌడ్, ప్రింట్ మీడియా ఇంఛార్జ్ గా అతీఖ్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా ఇంఛార్జ్ రాజేష్, సంయుక్త కార్యదర్శిగా రాజేందర్ శెట్టి, ఈశ్వర్ యాదవ్, ఎ.విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పెద్దింటి నందీశ్వర్, చింతకాయల రమేష్ లు ఎన్నికయ్యారు. వివిధ పత్రిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఉన్న గొల్లపల్లి గ్రామంలో నూతన నిర్మించిన గ్రామపం చాయతీ కార్యాల యాన్ని మంగళ వారం వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ప్రారం భించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న గ్రామస్తులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికున్న సమస్యల పై పలు వినతిపత్రాలు ఎమ్మెల్యేకు ఇవ్వడం జరిగింది. అక్కడే ఉన్న గ్రామ మహిళలతో ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీ పథకాల గురించి కాసేపు మాట్లాడడం జరిగింది. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఏ సమయంలోనైనా తనని సంప్రదించవచ్చు అని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్యలయంలో స్థానిక సర్పంచ్ బంకల సునీల్ కుమార్ , గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీ దేవి లను ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది. ఆయన వెంట మండలం ఎంపీపీ సేనాపతి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ భవాని, సత్యశీల రెడ్డి, జైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు కే రామచంద్ర తోపాటు మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన ర్యాలీ




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీపాద గంగాధర్ మాట్లాడుతూ, ఈరోజు కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భాన్ని గుర్తుచేస్తూ స్వాతంత్రోద్యమ సమయంలో కుష్టు వ్యాధి వచ్చిన వారిపట్ల వివక్షత చూపడాన్ని మహాత్మా గాంధీ గమనించి వీరి కొరకై ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వీరికి సరైన చికిత్స అందించి సమాజంలో భాగంగా వారిని గౌరవప్రదంగా చూడటం జరిగింది అందుకే మహాత్మా గాంధీజీ ఆయన వర్ధంతి సందర్భంగా ఇండియాలో జనవరి 30న కుష్టు వ్యాధి నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అదే రకంగా ప్రపంచవ్యాప్తంగా జనవరి చివరి ఆదివారం నాడు జరుపుకుంటారు .దీని ముఖ్య ఉద్దేశం దీనిపైన ఉన్న అనుమానాలను అపోహలను మూఢనమ్మకాలను తొలగించటం ఈ సంవత్సరం థీమ్ కూడా అదే బీట్ లెప్రసీ కుష్టుని సమాజానికి దూరంగా తరిమేద్దాం. ఈ వ్యాధిని తొలి దశలో గుర్తించి తర్వాత చికిత్స అందించి ఈ వ్యాధి ద్వారా వచ్చే ప్రమాదాలను అరికట్టి ఈ వ్యాధిగ్రస్తులను కూడా మన సమాజంలో భావి భారత పౌరులుగా ఎదగటానికి మన వంతు ప్రయత్నం చేసి కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల సామాజిక వ్యతిరేకతను రూపుమాపుదాం అంటూ మాట్లాడారు. జంతు శాస్త్ర విభాగధిపతి జి స్వాతి మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది ఒకప్పుడు ఇది ఒక శాపంగా మనం ఏదైనా పాపం చేస్తే దానికి శాపంగా వచ్చేది అనుకునేవారు అదే రకంగా వంశపారపర్యంగా వస్తుంది అనుకునేవారు ,కానీ ఇది మనకు 1873 వ సంవత్సరంలో హన్సెన్స్ అనే శాస్త్రవేత్త లెప్రసీ అన్నది మైకో బాక్టీరియం లేప్రే అనే ఈ సూక్ష్మజీవి ఒకరి నుంచి మరొకరికి తుమ్మినప్పుడు దగ్గినప్పుడు శ్వాస ,నాసికా, తుంపర్ల ద్వారా . వ్యాపిస్తుంది. వ్యాధి సోకిన అనంతరం దాదాపు మూడు నుండి 15 సంవత్సరాల వరకు పొదిగే కాలంగా ఉండి అనంతరం స్పర్శ లేని తెల్లచ్చలు చర్మంపై ఏర్పడటం నరాలకు కూడా సోకి చేతులు కాళ్లు వంకర పోవడం బొటనవేళ్ళ కింద ఏళ్ల తరబడి మానని పండ్లు తయారవుతాయి కుష్టు వ్యాధికి అత్యుత్తమ వైద్య విధానాలు అందుబాటులోకి వచ్చాయి డాక్టర్ల సూచనల మేరకు చికిత్స తీసుకుంటే సాధారణ జీవితం గడిపేందుకు అవకాశం ఉంది అంటూ మాట్లాడారు. అలాగే జంతుశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ బి మధుసూదన్ మాట్లాడుతూ, కొన్ని రోగాలు మనిషికి ఆరోగ్యాన్ని దూరం చేస్తే మరికొన్ని ఇతర మనుషులనే దూరం చేయగలవు అలాంటి వారటిలో కుష్టు రోగులని మొదటగా చెప్పుకోవాలి ఒక 50 సంవత్సరాల క్రితం వరకు కుష్టు రోగుల్ని అంటరానివారుగా చూసేవారు మచ్చలు, పుండ్లతో కనిపించే కుష్టు రోగుల్ని అసహ్యించుకునేవారు ప్రపంచంలో ఏటా రెండు నుండి మూడు లక్షల కుష్టురోగుల్ని గుర్తిస్తుంటే అందులో 25 వేల మంది భారతదేశంలోనే ఉంటున్నారు దీనితో కుష్టు వ్యాధి గురించి అవగాహన చికిత్స వివరాల గురించి అవగాహన పెంచుకోవలసిన అవసరం ఏర్పడింది. వ్యాధి నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉన్నట్లయితే వ్యాధి సంక్రమించిన వ్యాధిగా మారే అవకాశం ఉండదు అందుకే మంచి ఆహారం ,మంచి నీరు ,సరిపడా నిద్ర ,అదేవిధంగా సానుకూలమైన వైఖరి ,రోజువారిగా శారీరక వ్యాయామం చేస్తుండాలి. మానసిక మరియు శారీరక ఆరోగ్యం అనేది చాలా ముఖ్యం అందరూ కూడా చర్మం అనేది అందానికి అనుకుంటారు అలా కాదు ఆరోగ్యానికి మాత్రమే, చర్మ ఆరోగ్యమే దేహ ఆరోగ్యం ,దేహ ఆరోగ్యమే దేశ ఆరోగ్యం ,అనే నినాదంతో మనం ముందుకు పోవాలి కుష్టు వ్యాధి లేని ప్రపంచాన్ని మనం సాధించాలి ఇందులో ప్రతి ఒక్కరూ సమాజం అంతా తన వంతు కృషి చేసినట్లయితే మనం లెప్రసీలేని ప్రపంచాన్ని చూడవచ్చు. కార్యక్రమంలో అమీనా ముంతాజ్ జహాన్ ,సురయ్య జబీన్ ,నసీం భాను ,శ్రీలత ,ఆసియా బేగం ,డాక్టర్ సిహెచ్ శివప్రసాద్ ,వెంకటరమణమూర్తి, నాగలింగం విద్యార్థినిలు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

## వార్డులో పర్యటించి పనులు పూర్తి చేయించిన చైర్మన్ చిన్న దేవన్న



**అయిజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పురపాలక సంఘ పరిధిలోని 5వ వార్డు పరిధి పురంలో వార్డు కౌన్సిలర్ శ్రీ రాములుతో కలిసి మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా స్మశాన వాటికకు వెళ్లే దారిలో కంపచెట్లు పిచ్చిముక్కలు విపరీతంగా పెరిగి అంతిమ సంస్కారాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వార్డు ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే డోజర్‌తో అట్టికంప చెట్లను తొలగించి రోడ్డును చదును చేయించారు. డ్రైనేజీ కాలువలలో పూడిక అడ్డుపడి నీళ్లు రోడ్డుపై పారుతుండడంతో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న పై ఆగ్రహం వ్యక్తం చేసిన చైర్మన్ ఏమి చేస్తున్నారు పనులు చేయించకుండా అని గద్దించి వెంటనే ఆ పనులను పూర్తి చేయించారు. సీసీ రోడ్ల పనులను, వార్డు అభివృద్ధి పనులను నిధులు మంజూరైన వెంటనే త్వరలోనే ప్రారంభిస్తామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీరాములు, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఇన్చార్జి లక్ష్మన్న, జూనియర్ అసిస్టెంట్లు విజయ్, పవన్, వార్డు ఆఫీసర్లు, ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, శానిటేషన్ సిబ్బంది, చైర్మన్ వెంట ఉన్నారు.

## గ్రామస్తులకు సమతుల్య ఆహారం తీసుకోవడంపై అవగాహన సదస్సు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చేన్నారం గ్రామంలో ఉన్న అయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం హైదరాబాద్ లోని సైఫాబాద్ కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు గ్రామస్తులకు వారు తీసుకోవలసిన సమతుల్య ఆహారం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మంచి ఆరోగ్యం కోసం పోషకాహారం ఎంతో ముఖ్యమని వాటిని ఎంత మోతాదులో తీసుకోవాలని వాటిలో ఉండే పోషకా విలువలు గురించి వివరించారు. గర్భిణి స్త్రీలు, పాలిచ్చే తల్లులు తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలిపారు మరియు వివిధ వయసుల వారు, వివిధ రకాల వ్యాధులకు అనగా మధుమేహం, అధిక రక్తపోటు, రక్తహీనత,విటమిన్ ఎ, అయోడిన్ లోపం ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఎలాంటి ఆహారం తీసుకోవద్దు అన్న సమాచారాన్ని చార్టుల ద్వారా వివరించారు. ఏఎన్ఎం బృందం, గ్రామప్రజల్లు మరియు విద్యార్థులు యు.భార్గవి, పి. శృతి, జి. దీపా, జె. మౌనిక, పి. చందన, ఆర్ .రజిత, ఎమ్. తేజస్విని, పి. పరిమళ, కె. శృతి పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన 5వ వార్డు కౌన్సిలర్ నీరటి రవీందర్, 20వ వార్డు కౌన్సిలర్ నేరటి పద్మ చిన్న లు వార్డు ప్రజలతో కలిసి మంగళ వారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, నాయకులు చిన్న రాంరెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, పవన్ కుమార్ రెడ్డి,, భాస్కర్ రెడ్డి, బాల్ రెడ్డి, సంతు యాదవ్, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలి టిఎస్‌టియు

**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని టీఎస్ టి యు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం వడేపల్లి, మనోపాడ్, ఉండవెల్లి మరియు అలంపూర్ మండలలో టి ఎస్ టి యు సభ్యత్వ కార్యక్రమం లో భాగంగా ఉపాధ్యాయుల జీపీఫ్. పెండింగ్ బిల్స్, ప్రమోషన్స, బదిలీలు, మరియు, %బా.నా.జ% విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ఉండాలని. అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి.మల్లికార్జున. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా సహ కార్యదర్శి ఇ. మురళీధర్ ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు

## ఉత్కంఠంగా కొనసాగిన వాలీబాల్ పోటీలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు ఉమ్మడి మండల స్థాయి వాలీబాల్ సీనియర్ విభాగం పోటీల్లో 12 జట్లు పాల్గొనగా శ్రీరంగాపురం వాలీబాల్ జట్టు సెమీఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా ఆడి శ్రీరంగాపూర్ జట్టు ఫైనల్ కు చేరుకొని పెబ్బేరు మరియు శ్రీరంగాపూర్ జట్లు ఫైనల్ లో ఉత్కంఠ భరితంగా రెండు జట్లు హరా హెూరిగా ఆడి పెబ్బేరు జట్టు మొదటి స్థానంగా15000 రూపాయలు సొంతం చేసుకోగా రెండో స్థానంలో శ్రీరంగాపూర్ జట్టు10000 రూపాయలు సొంతం చేసుకోవడం జరిగింది

## నేడు సీసీ కుంటలో విద్యుత్ సరఫరా అంతరాయం

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** 132 కెవి అమరచింత ఉప కేంద్రం లో అత్యవసర మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నము 1.00 గంటల వరకు చిన్న చింతకుంట .ఉంద్యాల. అల్లిపూర్ మద్దూర్. ఎదులాపూర్ లక్ష్మీదేవిపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా ను నిలిపిస్తున్నట్లు చిన్న చింతకుంట మండల విద్యుత్తు ఏఈ సురేష్ బాబు తెలిపారు మండలంలోని ఆయా గ్రామాల వినియోగదారులు, వ్యాపారస్తులు, సహకరించగలరని మండల విద్యుత్ ఏ ఈ కోరారు.

## సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పానగల్ (మేజర్ న్యూస్):** సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు మదిలేటి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ముందుండి పని చేస్తుందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు, కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, రవికుమార్, మంజుల ఉపాధ్యాయులు నారాయణ వెంకటస్వామి నాగరాజు సురేష్ ప్రతాపరెడ్డి మల్లేష్ రాధాకృష్ణ పార్వతి గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దంపతులు మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యేను సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు అభిమానులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, సుచరిత రెడ్డి దంపతులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి ఆదరణ అభిమానం ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ నాయకులు పసుపుల విష్ణువర్ధన్ రెడ్డి, యన్ బి నాయుడు, సత్యారం జయనంద్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ ప్రాధాన్యతను తెలియజేయండి : పియువిసి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్




**మహబూబ్ నగర్‌పియు మేజర్ న్యూస్ :** మంగళవారం వాలెడిక్టరీ సెషన్ ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ వైస్ ఛాన్సలర్ పియు, డిజిటల్ మార్కెటింగ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సును హెచ్ఆర్ మరియు ఆర్థిక సేవలపై ప్రభావం చూపారు.వ్యాపార నిర్వహణ యొక్క వ్యవస్థీకృత విభాగం కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్ వైస్ ఛాన్సలర్, అడ్వాన్స్‌డ్ డిజిటల్ మార్కెటింగ్ యొక్క ట్రెండింగ్ థీమ్‌ను నిర్వహించినందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్‌ను అభినందించారు. ఉద్యోగుల కోసం స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించడానికి మరియు కంపెనీ అప్‌డేట్‌లను సులభంగా పంచుకోవడానికి వీలు కల్పించే సమర్థవంతమైన విధానాన్ని రూపొందించడానికి మార్కెటింగ్ మరియు హెచ్ఆర్ సహకరించగలవని చెప్పారు. ఉదాహరణకు, టెస్టిమోనియల్ వీడియోలను సృష్టించవచ్చు, సోషల్ మీడియా మరియు రివ్యూ సైట్‌లలో వారి అభిప్రాయాన్ని పంచుకోమని ఉద్యోగులను అడగవచ్చు మరియు మొదలైనవి.మార్కెటింగ్ అనేది ఆదాయాలు, వృద్ధి మరియు మూల్యాంకనం యొక్క ప్రధాన డ్రైవర్‌లలో ఒకటి. ఫైనాన్స్ అనేది మార్కెటింగ్ యొక్క ప్రభావాలను కొలవడం-నిర్దిష్ట మార్కెట్‌లలో నిర్వహించే నిర్ణయాల నుండి మరియు నిర్దిష్ట కస్టమర్‌లకు ధర నిర్ణయించడం, ప్రాథమిక ప్రకటనలు మరియు సందేశం పంపడం, ఉత్పత్తి రూపకల్పన మరియు ఉత్పత్తి శ్రేణుల పరిధి వరకు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కె నాగసుధ విభాగాధిపతి జావీద్ మహ్మద్ ఖాన్, డాక్టర్ ఎం అరుంధతిరెడ్డి, డాక్టర్ రాకెనీ జాయ్స్, ఎల్ విజయ్, డాక్టర్ రవి షరీన్, డాక్టర్ జిమ్మీ కార్టన్, గాలెన్నా, డాక్టర్ సిలాస్, రాము, ఆదర్శ కళాశాల విద్యార్థులు, ఎంబిఎఐ మరియు 2వ సంవత్సరం విద్యార్థులు మరియు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### -బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డేగ అనిల్ కుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డేగ అనిల్ కుమార్ అన్నారు జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నా జిల్లా అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ విద్యార్థులను గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు కొన్ని వసతి గృహాలలో కిటికీలు తలుపులు లేనందున విద్యార్థులు చలికి వర్షానికి ఇబ్బందులు పడుతున్నారని అధికారులు సరైన సందర్భంలో దుప్పట్లు కూడా అందించకుండా నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను పట్టించుకోకుండా ఉన్నారు, తక్షణమే విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని అదే విధంగా మెస్ ఛార్జీలు, నాణ్యమైన భోజనం అందించాలని లేని పక్షంలో విద్యార్థులతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లా అధికారుల పర్యవేక్షణ లేక మండలాల్లో ఉండే వసతి గృహాల అధికారులు విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు జిల్లా శాఖ అధికారులు వెంటనే అన్ని వసతి గృహాలను పరిశీలించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మెటీరియల్ అందించాలని డిమాండ్ చేశారు

## పెండింగ్‌లో ఉన్న మూడు డి.ఏ.లను ప్రకటించాలి : టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా కోశాధికారి వి. భాస్కర్




**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డి.ఏ. ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం సి. సి. కుంట మండల కేంద్రంలో టి. ఎస్. యు. టి. ఎఫ్. మండల అధ్యక్షులు జయంతి అధ్యక్షతన జరిగిన సి. సి. కుంట మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏంతోకాలంగా ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్న బదిలీలు పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం మొదలు పెట్టాలని, టెట్ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. ఈ సమావేశం లో మండల, జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలపై చర్చించారు. సంవత్సర కాలంగా జరిగిన కార్యాలపాల నివేదిక ను మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ప్రవేశ పెట్టగా ఆర్థిక నివేదికను కోశాధికారి శ్రీనివాసులు ప్రవేశ పెట్టారు. అనంతరం మండల ఎన్నికలను జిల్లా ఉపాధ్యక్షులు ఉమాదేవి నిర్వహించారు. అధ్యక్షులుగా జయంతి,ప్రధాన కార్యదర్శిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా రవీంద్రప్ప, అరుణ, కోశాధికారిగా శ్రీనివాసులు, కార్యద్రషులుగా %దీ%. శ్రీనివాస్, %దీ%. రాఘవేందర్, స్వాతి, రాజేశ్వరి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఫిబ్రవరి 1 నుండి 15 వరకు ఇంటర్ ప్రయోగ పరీక్షలు



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :-** జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో భాగంగా చీఫ్ సూపరిండెంట్ లకు ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థులకు నిర్వహించే ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 నుండి 15 వరకు నిర్వహిస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన హాల్ టికెట్లు సంబంధిత కళాశాల వెబ్సైట్ లో పొందుపరిచామని తెలిపారు. వాటిని ఆయా కళాశాల విద్యార్థులకు అందజేయమని అధికారులకు సూచించారు. పరీక్షకు సంబంధించిన అన్ని రకాల నామినల్ రోల్స్ మరియు ప్రశ్నాపత్రాలని వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. పరీక్షలకు చేయవలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. సమావేశానికి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ,ప్రైవేట్ మరియు గవర్నమెంట్ సెక్టార్ కళాశాలల ప్రిన్సిపల్స్ ప్రాక్టికల్స్ సెంటర్ ఉన్న వారు హాజరయ్యారు .జిల్లా వ్యాప్తంగా 47 ప్రాక్టికల్ సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నామని డిఐఈఓ తెలియజేశారు.

## నియోజకవర్గంలో పలు ఎస్సైల బదిలీలు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్ఐలను డి ఐ జి ఆఫ్ పోలీస్ జోన్ సెవెంత్ జోగులాంబ గద్వాల జిల్లా మహబూబ్నగర్ వారి ఆదేశాలతో బదిలీ చేయడం జరిగింది. నూతన ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టబోయే వారు అలంపూర్ ఎస్ఐగా ఏ .నాగరాజు, ఉండవల్లి ఎస్ఐగా కె శ్రీనివాసులు ,కోదండపురం ఎస్ఐగా జి కురుమయ్య ,ఇటిక్యాల స్సైగా వి వెంకటేష్ ,శాంతినగర్ ఎస్సైగా ఎం .సంతోష్ ,రాజోలి ఎస్సైగా జగదీశ్వర్ రెడ్డి మానవపాడు స్ఐగా ఎం చంద్రయ్య, లను నూతన ఎస్సైలుగా పలు పోలీస్ స్టేషన్లకు బదిలీ చేశారు. నూతన ఎస్సైలుగా బదిలీ అయిన ఎస్ఐలను వెంటనే ఆయా పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.

# మహాత్ముడికి ఘన నివాళి

**పానగల్ (మేజర్ న్యూస్ ):-** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలోని మహాత్ముడికి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మ గాంధీ అనుసరించిన విధానాలు దేశానికి ఎంతో మేలు చేకూరిందన్నారు. శాంతి అహింస వంటి ఆయుధాలను ధరించి ప్రపంచ శాంతికి ఒక దిక్సూచిగా నిలిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మహ్మదాపూర్ సర్పంచ్ జయరాములు సాగర్, అన్నారం తండా సర్పంచ్ రంగా నాయక్, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ సాగర్, పుల్లారావు బ్రహ్మయ్య రాము యాదవ్, ధర్గయ్య నాయుడు, బాలరాజ్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ వహీద్, మండల ఉపాధ్యక్షులు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** దేశంకోసం ప్రాణాలను అర్పించి అమరులైన వారి సేవలు మర్చిపోలేనివని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అమరుల స్మృత్యర్థ్యం 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలర్పించారని, వారి స్మృత్యర్థ్యం ప్రతి సంవత్సరం జనవరి 30 న అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. జనవరి 30వ తేదీ అమరవీరుల దినోత్సవం తో పాటు, దేశం కోసం ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ వర్ధంతిని సైతం నిర్వహించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కృషిచేసిన మహనీయుల అడుగుజాడల్లో నడవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఐ అండ్ పి ఆర్ ఏ డి యు.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మంగళ వారం విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతి పిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు,కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ గాంధీజీ ని ఎవరు ఎప్పుడు ఏ కోణంలో చూసిన ఒక ఉత్తమ వ్యక్తిత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న సంపూర్ణ రూపం ఆవిష్కరణతో నూతన ఉత్తేజాన్నిస్తుంది. నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు ఆయన మార్గదర్శకుడు, ఆయన శ్వాస పేదరికం, అంటరాని తనం, నిరక్షరాస్యత నిర్మూలన, దూరలవాట్లకు దూరంగా ఉండే సభ్య సమాజం, వీటన్నిటి సమాహారమైన గ్రామీణ భారతావని ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్య సంపూర్ణ రూపం. మనసా వాచా కర్మణా ఆచరించడం ఆయన నైజం.సమాజంలో అన్యాయాన్ని ఎదుర్కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది, ముఖ్యంగా యువత పోరాట ప్రతిమ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నది ఆయన దృడవిశ్వాసం. అకుంఠిత దీక్ష దక్షతతో సత్యం, అహింస లను పాటిస్తూ,సత్యా గ్రహం ను ఆయుధంగా మలుచుకొని తన నాయకత్వం లో ఆంగ్లేయులను ఈ దేశం నుండి పారద్రోలి దేశాన్ని స్వాతంత్ర్యం ప్రసాదించారు అని, బలాలతో పాటు బలహీనతలను కూడా ఆత్మకథ లో వివరించిన ఘనత గాంధీజీకి దక్కిందని అన్నారు. నేటి అస్థిర ప్రపంచానికి గాంధీ శాంతి,అహింస సిద్దాంతాలు ఎంతో అవసరం అని, అహింసాయుత మార్గం లో ఆచరణాత్మకంగా దేశ స్వాతంత్ర్యం కోసం,ప్రజా విముక్తి కోసం పాటుపడిన వారి మార్గం అనేక ప్రజాస్వామ్య పోరాటాలకు మార్గదర్శిగా పనిచేసిందని తెలుపుతూ పాలకులే కాదు ప్రజలూ గాంధీ మార్గం లో నడిస్తే దేశమే కాదు ప్రపంచం సుభిక్షంగా వర్ధిల్లుతుంది,ప్రపంచ శాంతి నెలకొంటుందని తెలుపుతూ ఘనంగా నివాళులు అర్పించారు,కార్యక్రమం లో విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షులు బుసిరెడ్డిసుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, ప్రభాకర్ , సాయి రెడ్డి,పాపి రెడ్డి సుదర్శన్ గౌడ్ విష్ణుమూర్తి, బాలస్వామి రావు, కృష్ణయ్య,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

**అయిజ మేజర్ న్యూస్ :** జాతిపిత భారత స్వాతంత్ర సాధకుడు మహాత్మా























గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అయిజ పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ శిక్షావలి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘన నివాళు లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో స్థాపిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ గిత్తల దేవరాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ సాంబశివుడు, ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, బీసీ సెల్ టౌన్ ఉపాధ్యక్షులు బసవరాజు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** జాతిపిత భారత స్వాతంత్ర సాధకుడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కౌకుంట్ల మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎల్లయ్య మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎల్లయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, అందించిన జాతిపిత మహాత్మా గాంధీ, మహాత్మా గాంధీ ఆశయాలను కాపాడుతూ ముందుకు సాగుదాం, ఆయుధం లేకుండా శాంతి తోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబశివుడు, శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు, తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు మంగళవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సత్యం గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కృష్ణమూర్తి జూలూరు యాదగిరి ఎర్రం రమేష్ విజయ్ కుమార్ ఎం నరసింహులు నాగేష్ ఉస్మాన్ పర్వతాలు ఆచారి తదితరులు పాల్గొన్నారు

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సిద్ధార్థ మోడల్ స్కూల్ లో గాంధీజీ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ పాఠశాల డైరెక్టర్ ఎం సువర్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం గాంధీజీ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఎన్నో త్యాగాల ఫలితం అని స్వాతంత్రం సిద్ధించిందని ఆ పోరాటానికి అహింసా మార్గంలో మహాత్మా గాంధీ సారధ్యం వహించి ముందుకు నడిపించారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ రమేష్ గౌడ్, రామస్వామి, విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి జరుపుకున్నారు. అహింస, సత్యాగ్రహలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ, స్వతంత్రాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి ఈ సందర్భంగా కమాండెంట్ ఎన్ వి సాంబయ్య పూలమాలతో నివాళులర్పించారు. అదేవిధంగా ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం , అబ్దుల్ రషీద్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజారావు రాజుగారు గోపాల్ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్లో మహాత్మా గాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. పాఠశాల చైర్ పర్సన్ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేడు జనవరి 30 తేదీ అనగా భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటారు. ఆయన అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. ఆయన 1869 అక్టోబర్ 2న జన్మించారు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చెప్పిన గొప్పవారు. 13 ఏండ్ల వయసులో అప్పటి ఆచారము ప్రకారము కస్తూరిబాయితో వివాహము జరిగింది. వీరికి నలుగురు పిల్లలు కూడా ఉన్నారు. అహింసను భారీస్థాయిలో రాజకీయాలలో మొదట ఉపయోగించిన వ్యక్తి గాంధీజీ. అహింస సిద్ధాంతాన్ని భారతీయ ఆధ్యాత్మిక ఆలోచనా విధానంలోనూ, హిందు, బౌద్ధ, జైన, యూదు, క్రైస్తవ మతాల్లోనూ పలుమార్లు పేర్కొన్నారనీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాఠశాల చైర్పర్సన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ నివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వరరావు, నందిని కేని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** శాంతి అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహానుభావుడు మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జాతిపిత వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్ లోని గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్రహ్మయ్యచారి, ఎల్.సతీష్, చీర్ల చందర్, చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోనీ తహసిల్దార్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి తహసిల్దార్ సి. కృష్ణయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ అహింస. సత్య గ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ. స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత.మహాత్ముడు గాంధీజీ అన్నారు ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ లు.తిరుపతి. శశికిరణ్. టైపిస్టు. సంజీవ. ఏ ఎస్ ఓ శ్రీకాంత్ మాజీ కోఆప్షన్ జాకీర్ జూనియర్ అసిస్టెంట్ కె రాములు చెన్నమ్మ మాసన్న తదితరులు పాల్గొన్నారు

## సబ్ ఇన్స్పెక్టర్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



నారాయణ పేట మేజర్ న్యూస్ : మండల నూతన ఎస్సై గా భాధ్యతలు తీసు కున్న వసంతను బుధవా రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు ఖాజా, తమ్మాలి రఘు మీసేవ వెంకట్రామిరెడ్డి అనందు ఎస్సై నీ సన్మానించారు కార్యక్రమంలో కార్యకర్తలు ఉన్నారు

## కారు బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి





మక్తల్,రూరల్ మేజర్ న్యూస్: మక్తల్ మండల పరిధిలోని కాచ్వార్ గ్రామం దగ్గర 167 జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న బి.యం.డబ్లు కారు బైక్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు మక్తల్ పట్టణంలోని భరత్ నగర్ కు చెందిన వడ్డే బాలరాజు 28 సం"లు, కాచ్ వార్ గ్రామానికి చెందిన ప్రభాకర్ 33 సం"లు గా గుర్తించి మృతదేహాలను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు ఇద్దరు మక్తల్ లో ఓ ప్రైవేటు క్లినిక్ లో హెల్త్ అసిస్టెంట్లుగా పని చేస్తున్నారు. ఇద్దరు స్నేహితులు ఒకేసారి మృతి చెందడంతో రెండు కుటుంబాలలో పెద్ద దిక్కును కోల్పోయారు. ఇరు కుటుంబాలలో విషాదఛాయలు అలముకున్నాయి ఆస్పత్రి లో మృతదేహాల వద్ద కుటుంబ సభ్యులు బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు

## ఇంటి యజమాని అద్దె కట్టాలి మందలించడంతో యువకుడు ఆత్మహత్యాయత్నం

నవాబ్ పేట మేజర్ న్యూస్.. సోమవారం రాత్రి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ గ్రామంలో యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది.ఇంట్లో ఉండాలంటే అద్దె ఇప్పుడే ఇవ్వు లేదా ఖాళీ చేసి వెళ్లిపో అని ఇంటి యజమాని కండీషన్ పెట్టడంతో ఈ రాత్రి ఎక్కడికి వెళ్ళాలి ఉదయం వరకు అవకాశం ఇవ్వాలని వేడుకున్నాడు మురళి కృష్ణ అతని తండ్రి నర్సింహులు వేడుకున్నారు అయినా కనికరం లేకుండా వత్తిడి చేసిన యజమాని కండీషన్ పెట్టడంతో తీవ్ర మనస్తాపం చెందిన యువకుడు మురళి కృష్ణ ఇంటి పక్కనే రోడ్డు పైన పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఈ సంఘటన వివరాలు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చి క్షతగాత్రుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్చారు.బాధితుని తండ్రి నర్సింహులు మాట్లాడుతూ ఇంటి యజమాని పెట్టిన కండిషన్ వల్లనే తన కొడుకు మురళి కృష్ణ ఆత్మహత్యయత్నం పాల్పడ్డారు అని అన్నారు.ఇంటి యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించారు.

## క్రషర్ మిషన్ దగ్గర అనుమాన స్పదంగా వ్యక్తి మృతి

దామరగిద్ద మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని క్రషర్ మిషన్ దగ్గర పనిచేస్తున్న ఒడిషా కు చెందిన వ్యక్తి సోమవారం రాత్రి అనుమానస్పందంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఆ వ్యక్తి ఎందుకోసం చెట్టుకు ఉరివేసుకొని హత్య హత్య చేసుకున్నాడు అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఈ విషయమై స్థానిక పోలీసుల కు వివరణ కోరగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

## మహాత్ముని సిద్ధాంతమే దేశానికి శ్రీరామరక్ష - లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్



కల్వకుర్తి మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలే భారతదేశా నికి శ్రీరామరక్ష అని లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు లయన్ కల్మిచర్ల రమేష్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింస అనే సిద్ధాంతంతో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని లయన్ కల్మిచేర్ల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి కార్యదర్శిక్ చిగుల్లపల్లి శ్రీధర్, కోశాధికారి గోవిందు శ్రీనివాస్, బచ్చు రామకృష్ణ, కల్వ మనోహర్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుబ్బ కిషన్, కొండూరు కృష్ణయ్య, వాస శేఖర్, రమేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ ఉన్నారు.

## తాటిపాముల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం తాటిపాముల గ్రామానికి విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘా రెడ్డి యూపీఎస్ తాటిపాముల పాఠశాలను సందర్శించి పెచ్చులూడుతున్న తరగతి గదులను పరిశీలించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి త్వరితగతిన నూతన తరగతి రూముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారిగా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ మేఘారెడ్డి కి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్యే గారిని శాలువా, పూల బొకేతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ జెడ్పీటీసీ శ్రీ రాజేంద్రప్రసాద్ యాదవ్, గ్రామ సర్పంచ్ శ్రీ సత్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ రాములు యాదవ్, ఉప సర్పంచ్ కురుమన్న , నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు రామచంద్రయ్య, శేఖర్ రెడ్డి, రేణుక, మాధవి లత, రాజు, రవి గ్రామస్థులు, పాల్గొన్నారు.

## సౌత్ జోన్ టెన్నిస్ పోటీలలో పియు ప్రతిభ చాటాలి



మహబూబ్ నగర్ పి యు మేజర్ న్యూస్ : సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు విశ్వవి ద్యాలయ టేబుల్ టెన్నిస్ పురుషుల జట్టు మంగళవారం నాడు డాక్టర్ అంబేద్కర్ లా యూనివర్సిటీ, చెన్నైలో నిర్వహించే సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటుందని పి యు పి డి డాక్టర్ వై శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీలు ఫిబ్రవరి 1 నుండి 3 వరకు నిర్వహిస్తారు. క్రీడాకారులకు ట్రాక్ సూట్ మరియు టీం యూనిఫార్మ్ అందజేసి మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని యూనివర్సిటీ పీడి కోరారు .కార్యక్రమంలో ఉపకులపతి లక్ష్మీకాంత్ రాథోడ్ మరియు పి యు రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు పాల్గొని క్రీడాకారులకు సూచనలు ఇచ్చారు. టేబుల్ టెన్నిస్ కోచ్ బి నరసింహ విద్యార్థులకు సూచనలు.

## బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన



పానగల్ (మేజర్ న్యూస్ ):- మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు సోషల్ వర్కర్ నరేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, బాల్య వివాహాలు చెయ్యడం చట్ట రిత్యా నేరమని అవగాహన కల్పించాలని కోరారు, 18 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి ఒక్కరు బాలలేనని తెలిపారు. బాల్యవివాహ నిషేధ చట్టం-2006, గర్భస్థ శిశులింగా నిర్ధారణ చట్టం-1994, గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అందిస్తున్న సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098,100 లపై అయన అవగాహన కల్పించారు, కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లు ఆసియా బేగం, షాహిన్ బేగం, డిహెచ్ఈడబ్ల్యూ శ్రీవాణి, సుమ, సలోని తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామ పంచాయతీ భవన ప్రారంభం

### : ముఖ్య అతిథులుగా ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి

నవాబ్ పేట మేజర్ న్యూస్..నవాబ్ పేట్ మండలం పరిధిలోని ఊరంచు తాండ నూతన భవన ప్రారంభోత్సవం కార్యక్రమం జరుగుతుంది అనిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మన్నే శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొని ప్రారంభం చేస్తారని సర్పంచ్ ఉప సర్పంచ్ మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆర్టిఏ కార్యాలయంలో రక్త దాన శిబిరం



పాలమూరు మేజర్ న్యూస్: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళ వారం మహబూబ్ నగర్ లోని ఆర్ టీ ఎ కార్యాలయంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఆర్ టి ఎ నరేష్, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ తో కలిసి రక్త దాన శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త దానం చేయడం మహా గొప్ప దానమని అన్నారు. తలసేమియా బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. రక్త దానం చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రక్త దానం చేసిన ఆర్ టీ ఎ ఉద్యోగులు, వాహన దారులు 52 మంది ని అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. నాల్గవ తరగతి ఉద్యోగులకు హైజా నిక్స్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో యం సి మెంబర్ బాబుల్ రెడ్డి, ఆర్ టి ఎ సిబ్బంది పాల్గొన్నారు

## సంజయ్ ఇండియన్ గ్యాస్ అధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



నారాయణపేటమేజర్ న్యూస్ : దామరగిద్ద గ్రామానికి చెందిన దాసరి కొండప్పకు పద్మశ్రీ అవార్డు ప్రకటించినందువల్ల బుధవారం సంజయ్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ తరపున కొండప్పను భీమయ్య గౌడ్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది బీద కుటుంబానికి చెందిన కొండప్ప ఆర్థికంగా ఆదుకొని తగు సాయం చేయాలని కోరడం జరిగింది కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు భీమయ్యగౌడ్ మాజీ ఎంపిటిసి భానుప్రియ రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వీధి లైట్లు ప్రారంభోత్సవం చేసిన సర్పంచి రేవతమ్మ

మరికల్ మండలం తీలేరు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో తీలేరు స్టేజి నుంచి ఊరి లోపల వరకు ఏర్పాటుచేసిన నూతన విద్యుత్ లైట్లను మంగళవారం సాయంత్రం గ్రామ సర్పంచి రేవతమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి రేవతమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో సుమారుగా నాలుగు లక్షల పైన వ్యయంతో తీలేరు గ్రామ స్టేజి నుంచి ఊరిలో వరకు సుమారుగా 30 స్తంభాలు నూతనంగా ఏర్పాటు చేసి రోడ్డు మార్గం గుండా విద్యుత్ లైట్లు వేయడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి మా హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సునీత, వార్డు సభ్యులు శ్రీలక్ష్మి, కుర్మన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ ఆశయం మేరకు దేశాన్ని కుష్టు వ్యాధి రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. జనవరి 30 కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, ఈ సందర్భంగా అధికారులంతా కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. కుష్టు వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు కుష్టు వ్యాధితో బాధ పడుతున్న వారికి పోషకాహార కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావు, డీ ఎం హెచ్ వో జయచంద్ర, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఇతర అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రేవల్లి మండ లం బండరావిపాకులకు చెందిన బాలస్వామి, వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన తిరుపతయ్య లను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. బాధితులు ఆందోళన చెందవద్దని, మీకు అండగా ఉంటానని ఆయన భరోసానిచ్చారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు పలు సూచనలు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి - మాడెమోని నర్సిములు

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** ప్రతి ఏటా ఫిబ్రవరి 3న మన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రము లోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద మండల సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించి కేక్ కటింగ్ ఉంటుంది అని బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు పిలుపునిచ్చారు.ప్రతి ఏడాది నిర్వహిస్తూ వస్తున్న రక్తదాన శిబిరాన్ని ఈ ఏడాది కూడా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు చెప్పారు. ఫిబ్రవరి 3వ తారీఖున ఉదయం 9 గంటల నుండి జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్స్ లో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమానికి అశేషంగా తరలి వచ్చి రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారమౌదామని పిలుపునిచ్చారు.

## రికార్డు ఆధారంగా రైతులకు న్యాయం - వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వీపనగండ్ల(మేజర్ న్యూస్ ):** మండల పరిధిలోని గోపల్ దిన్నె శివారులోని గ్రామ శివారు లో గల సర్వే నెంబర్ 357లో గల ప్రభుత్వ భూమిని వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. నలభై సంవత్సరాలక్రితం పై సర్వే నెంబర్ లోని 351ఎకరాల 36గుంటల భూమిని గోపల్ దిన్నె. రంగవరం. పులగారజర్ల చెందిన 173మంది రైతులకు లావణి పట్టా ఇవ్వగ మారో నలుగురు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు 20ఎకరాలను ఇవ్వడం జరిగింది. పంపిణి చేసిన భూమి పోగ ఇంకా 41ఎకరాలు మిగిలి ఉన్నట్లు తెలిపారు.పట్టాలు పొందిన రైతులు కొందరు సాగు చేసుకోవడం జరిగింది. ఒర్షభావ పరిస్థితుల కారణంగా పట్టాలు పొందిన రైతులు సూదురా ప్రాంతాలకు వలస వెళ్లగా అట్టిభూములను కొందరు అట్టి భూములపై కన్నేసి సాగు చేసుకువడం తో నిజమైన పట్టాదారులకు అక్రమదారులకు సమస్య తేలేతింది. దింతో అర్హుల గుర్తింపు కోసం కలెక్టర్ భూమిని పరిశీలించడం జరిగింది.లావాణి పట్టాలు పొందిన రైతుల వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలన చేసేందుకు రెండు రోజులు అధికారులు ఇక్కడే విచారణ చేసి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. భూ పరిశీలన కార్యక్రమంలో అర్డివో పద్మావతి. తహసీల్దార్ వరలక్ష్మి.ఎస్ ఐ రవిప్రకాష్.సర్వేయర్ పెన్నయ్య.ఆర్ఐ కురుమయ్య. సర్పంచ్ విజయకుమార్ పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం బోరు వేయించిన ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** కల్వకుర్తి మండల పరిధి తాండ్ర గ్రామంలో శివాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి తన సొంత డబ్బులతో బోరు డ్రిల్లింగ్ పనులు చేపట్టారు. గ్రామంలోని శివ స్వాములు గత మూడు రోజుల క్రితం మాలా ధరించారు, దేవాలయం వద్ద స్వాములకు త్రాగునీరు, స్నానాలకు తీవ్ర నేటి సమస్య ఎదుర్కొంటున్నారు, ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఆయన బోర్ డ్రిల్లింగ్ చేయించడం జరిగిందని ఆశాదీప్ రెడ్డి యువజన నాయకులు తెలిపారు, గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గాంధీజీ చూపిన మార్గంలో పయనిద్దాం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** గాంధీజీ చూపిన మార్గంలో మనందరం పయనిద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం లోని గడియారం చౌరస్తా వద్ద మంగళవారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎం ఎల్ ఎ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఆశయాలను కాపాడుతూ, ముందుకు సాగుదాం అని అన్నారు. ఆయుధం లేకుండా శాంతి తోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం అంటే ప్రతి వ్యక్తి చట్టప్రకారం తనకు నచ్చిన పద్ధతుల్లో సంతోషంగా, స్వేచ్ఛగా జీవించడమే అని అన్నారు. అధికారం ఉందికదా అని నియంతృత్వ పోకడలతో ప్రజల పై జులుం ప్రదర్శిస్తే, నాటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలించి వేసారని ఆయన తెలిపారు. అనేక దేశాల్లో గాంధీ గారి జయంతి మరియు వర్ధంతి ని జరుపుకోవడమే కాదు గాంధీ జీ చూపిన అహింసా మార్గంలో నడుస్తున్నాయని ఆయన చెప్పారు. పది సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఓటు ద్వారా వారికి స్వేచ్ఛ ను తెచ్చుకున్నారని గుర్తుచేసారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత , మాజీ అధ్యక్షురాలు శ్రీమతి బెక్కరి అనిత , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, లింగం నాయక్, లక్ష్మణ్ యాదవ్, రామచంద్రయ్య, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ఎం ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్, ఐ ఎం టి యు సి రాములు యాదవ్, ప్రవీణ్ కుమార్, జగదీష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన ఉండాలి - అదనపు కలెక్టర్ కే సీతారామారావు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎం)పై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ కే సీతారామారావు అన్నారు. ప్రజలకు ఈవీఎంత్రాలపై కలిగించడానికి ఈవీఎం యంత్రాలను ఈవీఎం గోదాముల నుండి ఈవీఎంలను తరలించే ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ల గురించి తెలుసుకోవడానికి అచ్చంపేట కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయాలతో పాటు నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో అవగాహన కేంద్రాలను రేపటి నుంచి అందుబాటులోకి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తామన్నారు. బుధవారం నుండి కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయంలో అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. అనంతరం మాక్ పోలింగ్ నిర్వహించి తాము వేసిన ఓట్లను పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ డిప్యూటీ తహసీల్దార్ రఘు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయా తాహసిల్దార్లు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మద్దిలేటి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 1వ తేదీ నుండి జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించేటట్లు చూడాలని అధికారులకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మద్దిలేటి సూచించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో చీఫ్ సూపరింటెండెన్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు కొనసాగుతాయని, ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు 43 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జనరల్ సైన్స్ రెండో సంవత్సరం విద్యార్థులు 3662 మంది, వొకేషనల్ విద్యార్థులు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు 6438 మంది ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కానున్నారని అన్నారు .ఇంటర్మీడియట్ బోర్డువారి ఆదేశానుసారం పరీక్షలు పకడ్బందీగా ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేషన్ సభ్యులు ప్రకాశం శెట్టి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామ ఆర్య నాయక్ తాండ, కంబల్లాపురం తండా లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆర్ఐడిఎఫ్ నిధులనుంచి 26 లక్షల వ్యయంతో 20 కిలోలీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును నిర్మిస్తున్నట్లు ఈఈ మేఘారెడ్డి పేర్కొన్నారు బిలిఈ సందర్భంగా మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ట్యాంకు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,లి మండలనాయకులు బీరం రాజశేఖర్ రెడ్డీలి,మండల అధ్యక్షులు రాముల యాదవ్,లి శ్రీహరి కంబాలాపుర్ ఎంపీటీసీ ఎల్లస్వామి, బీమన్నా,శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, జే ఆశన్న, సర్పంచులు సత్యం యాదవ్‌లి, కంబాలాపూర్ సర్పంచ్ మంజుల రాజవర్ధన్, ఉపసర్పంచ్ కురుమయ్యలి, ఎంపిటిసి పార్వతమ్మ, గ్రామ అధ్యక్షుడు కురుమయ్య,అధ్యక్షులు యాదవ రెడ్డి, గోపాల్ నాయక్, బలరాం నాయక్, గౌడ నాయక్‌లి, మేకల అశోక్ అశోక్ కుమార్ రెడ్డి,నీరడి ఆనంద్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు... మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పట్ట పగలు గుట్టు చప్పుడు కాకుండా గుట్ట తవ్వకాలు - తవ్వకాలు నిలిపి వేసిన అధికారులు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం కల్వకుర్తి – జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన ఉన్న ఉర్కొండ గుట్టకు కొందరు వ్యక్తులు జెసిబి సహాయం తో ట్రాక్టర్లతో మంగళ వారం పట్ట పగలు గుట్టు చెప్పుడు కాకుండా గుట్ట తవ్వకాలు చేపట్టారు. గుట్టను తొవ్వుతున్న విషయం తెలుసుకున్న ఆర్ ఐ సతీష్ చంద్ర, పోలీసులతో కలిసి గుట్ట వద్ద కు చేరుకొని తవ్వకాలు నిలిపి వేశారు. ఈ సందర్భంగా ఆర్ ఐ సతీష్ చంద్ర మాట్లాడుతూ అనుమతులు లేకుండా గుట్ట ను తువ్వుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న జెసిబి, ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఆర్ఐ సతీష్ చంద్ర తెలిపారు, ఎవరైనా అనుమతులు లేకుండా గుట్ట తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు